VISALANDHRA VIJAYAWADA Phone No 276

4 పేజీలు ఒక అణా రిజిస్టర్డ్ నెం. A 143

విశాలాంధ్ర

సంపుటి 5 ★ విజయవాడ సోమవారం ఆగస్టు 6, 1956 ★ సంచిక 113

DEPT OF INFORMATION AND PUBLIC RELATIONS, HYDERABAD-ON-NEWS PAPER RECORDS FILE

ఆంధ్ర - తెలంగాణా ఒడంబడిక

శాసన సభ చర్చించ వచ్చునట

కర్నూలు, ఆగస్టు 5

ఆంధ్ర శాసనసభ్యులు కోరినట్లుగా ఆంధ్ర - తెలంగాణా వాసులు ఈ మధ్య కుదుర్చుకున్న ఒడంబడికను చర్చించవచ్చునని ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారు నిన్న తెలియజేశారు

ఆంధ్ర శాసనసభ ఆగస్టు 8 న సమావేశమౌతున్నది

మధ్యప్రాచ్యానికి బ్రిటిషు సాయుధ దళం తరలింపు

పోర్టు సైద్, ఆగస్టు 5

"రిడ్ డెవిల్స్" పారాట్రూప్ దళాన్ని బ్రిటిష్ అధికారులు హుటాహుటిని మధ్యప్రాచ్యానికి తరలించటానికి ఏ క్షణాన్నయినా సిద్ధంచేసినట్లు తెలుస్తోంది

గోదావరివరదలు - రాజమండ్రివద్ద ఈరోజు 59 అ. నీటిమట్టం

పులవాగు, జల్లేరు, ఎర్రకాల్వ, బసేరు మున్నగు కొండవాగులపొంగు-20 వేల ఎకరాల్లో పైరులనష్టం

రాజమండ్రి పల్లపుప్రాంతాల్లో వరద నీరు : గట్టువద్ద 250 ఇళ్లు ముంపు

[విశాలాంధ్ర విలేఖరి]

రాజమండ్రి, ఆగస్టు 5

గోదావరి యింకా పొంగుతూనేవుంది ఈ రోజు ఉదయం పదిగంటలకు రైలు వంతెనవద్ద నది నీటిమట్టం 59 అడుగులు వుంది

ధవళేశ్వరం ఆనకట్టపై నీటి మట్టం నేటి సాయంత్రానికి 14.8 అడుగులకు తరగవచ్చునని హైదరాబాదునుంచి ఇక్కడకు చేరిన అధికార వర్గాలు బట్టి తెలుస్తోంది నిన్న సాయంత్రం అక్కడ నీటిమట్టం 18.8 అడుగులు వుంది.

గత శనివారం రోజులుగా రైలు వంతెనవద్ద గోదావరి నది నీటిమట్టం రోజుకు ఒక అడుగు చొప్పున పెరుగుతూ వస్తోంది

నిన్న రైలు వంతెనవద్ద నీటిమట్టం 59 అడుగులు ఉండగా నేడు అది 59 అడుగులకు పెరిగింది.

గోదావరివరదలకట్ల రాజమండ్రి పట్టణ పల్లపు ప్రాంతమంతా జలమయమైంది. వరదనీరు పట్టణాన్ని చుట్టుకొని కాకినాడకట్ల కుమ్మలాం ప్రాంతం వద్దంలోనుండి మునిగింది మునిసిపల్ అధికారులు పల్లపుప్రాంత ప్రజలకు తోడ్పడటానికై సంతృప్తి కరమైన చర్యలేవీ తీసుకోలేదు

వెలలోకం నీటిలో నిండిన వీధుల గుండా ప్రజలు కొన్ని రోజులపాటు బడకలపై పరిస్థితి ఏర్పడింది మొన్నటినుండి ప్రజలు ఇళ్ళలోకి నీరుచేరడంవల్ల ఇళ్ళు భారీగా కూలిపడ్డాయి ఆర్యాపురంలోని కన్న పునిసు బయటికివచ్చే మార్గంలేదు

ఆలమటోటప్రాంతానికి ముంపు నీరుపోయే డ్రైనేజీలేవు ఇందువల్ల తోడు వర్షపునీరు, ఊటనీటితో పల్లపు ప్రాంతమంతా మునిగిపోయింది హరిజన, కెట్టిబత్తిలి, రడ్డీలపేటలలో ప్రజలు కూడా ఇక్కడకు లోనవుతున్నారు

గోదావరిగట్టున నివసించే 800 ఇళ్ళలో 250 మునిగిపోయాయి తలదాచుకోవడానికి వేరు చోటు లేక ప్రజలు గట్టుపైన దిక్కులేక తిరుగుతూ నివసించవలసి వస్తున్నది

వరద నీటితోను, ఊట నీటితోను ఎండిన ప్రాంతాలలో ప్రజలు కష్టపడుతున్న ఇక్కడ్లను గురించి పురపాలక సంఘ సభ్యులు శ్రీ కాలాదాస్, శ్రీ ఏలూరి సూర్యారావు గార్లు వైస్ చైర్మన్ తదితర అధికారులతో వచ్చి చూచారు వీరితోగలసి రుమ్మలాం ప్రాంతాన్ని పరిశీలించారు

నిన్న, ఈరోజు గోదావరి వంతెన వద్ద నీటిమట్టం 59 అడుగులు ఉండగా ధవళేశ్వరం ఆనకట్టవద్ద 18.8 అడుగులు వుంది రాజమండ్రి ప్రత్యేక ధవళేశ్వరం కన్సర్వేటర్ వరదల విషయమై తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి ఉభయ గోదావరి జిల్లాల కలెక్టర్లకు హెచ్చరికలు పంపినట్లు తెలుస్తున్నది ధవళేశ్వరం పబ్లిక్ వర్క్స్, రెవెన్యూ శాఖాధికారులు జాగ్రత్తలు తీసుకొంటున్నారు

గోదావరి వరదలు తగ్గుముఖం పట్టక పోవడంవల్ల 1953 వరదభీతి కారణంగా అయిన రాజమండ్రి ప్రజానీకం నిన్న, ఈరోజు భయాందోళన చెందుతున్నారు 1953 వరదల తర్వాత గట్లు పెరగాలని చెందడంవల్ల గట్టుపై ప్రమాదంలేదని అనుకోవటం లేదు

* సూయజ్ కాలువ అంతర్జాతీయ పరిశీలనకు పోవలసినదిగా ఈజిప్టుకు బ్రిటన్ ఆహ్వానం పంపింది

విశాఖలో వాణిజ్య కార్యాలయం

స్థాపించడానికి భారత ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 4

విశాఖపట్టణంలో వాణిజ్య కార్యాలయాన్ని స్థాపించేందుకు భారత ప్రభుత్వం నిర్ణయించింది

ఈ విషయాన్ని వెల్లడిస్తూ వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖనుండి నేడొక ప్రకటన వెలువడింది.

విశాఖలో వాణిజ్య కార్యాలయం మద్రాసులోని దిగుమతులు ఎగుమతుల జాయింటు చీఫ్ కంట్రోలర్ పరిపాలనక్రింద వుంటుంది

విశాఖ వాణిజ్య కార్యాలయం ఆగస్టు 9 న తేదీనుండి పనిచేస్తుంది

నెల్లూరు, చిత్తూరు, కడప, అనంతపురం, బళ్ళారి కర్నూలుజిల్లాలు మినహా ఆంధ్రలోని తతిమ్మా జిల్లాలన్నీ విశాఖ వాణిజ్య కార్యాలయం క్రింద వుంటాయి

అడ్మినిస్ట్రేటర్ రాజు, ప్రధాన మంత్రి విజయలక్ష్మి మంత్రి టర్కీని సందర్శించడానికి అంగీకరించారు

ఆంధ్రకు కేంద్రంచే $5\frac{1}{2}$ లక్షలు రుణం

రైతులకు ఆయిల్ ఇంజన్లు, విద్యుత్ మోటారు పంపులు సరఫరా చేసేందుకు

కర్నూలు, ఆగస్టు 4

ఆయిల్ ఇంజన్లను, విద్యుత్ మోటార్ పంపుసెట్లను కొని రైతులకు కాయిదా పద్ధతిపై అమ్మేందుకుగాను కేంద్రప్రభుత్వం ఆంధ్ర ప్రభుత్వానికి ఐదున్నర లక్షల రూపాయల రుణాన్ని మంజూరు చేసింది

వ్యవసాయోత్పత్తిని అధికంచేయాలన్న పథకంక్రింద తీసుకున్న మంజూరు చేయబడిందని నేడొక పత్రికా ప్రకటన వెలువడింది

వరదపీడితులకు ధాన్యం చౌకగా అందించేఏర్పాటు

పట్టణాలలో చౌక డిపోలు నెలకొల్పుతామని ముఖ్య మంత్రి ప్రకటన

(విశాలాంధ్ర విలేఖరి)

కర్నూలు, ఆగస్టు 5

వరద దెబ్బతిన్న ప్రాంతాలలో ముఖ్యంగా పట్టణాలలో చౌక ధాన్యం డిపోలు ఏర్పాటు చేయబడతాయని ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు నేడిక్కడ పత్రికా విలేఖరులతో చెప్పారు

మద్రాసు ప్రభుత్వం కేంద్రం నుండి ధాన్యం నిల్వలు తీసుకొన్నట్లే, ఇక్కడ కూడ తీసుకొంటామని, స్థానికంగా ధాన్యం సేకరిస్తామని అన్నారు

వరద ప్రాంతీయుల దుస్థితి దృష్టిలో వుంచుకొని, కాకినాడ ఇన్సూరెన్సు సొమ్ము చేయబోతుని, వారి సహాయార్థం అదనంగా కాకినాడ మంజూరు చేయబడతాయని తెలియజేశారు రెవెన్యూమంత్రితోను, రెవెన్యూశాఖ కార్యదర్శితోను సంప్రతించి కాకినాడ త్వరలో ఉంచేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు

కొల్లేరు ఒక మహా సముద్రంలాగ వుందని ఆ ప్రాంతంలో తన పర్యటన జ్ఞాపకాలను గురించి విశదీకరించారు

ఇరుమేరు రిజర్వాయరుపై పునః పరిశీలన

వరదల ఆనవాళ్ళు దృష్ట్యా, ఇరుమేరు రిజర్వాయరు విషయమై రాష్ట్ర ప్రభుత్వం తన దృక్పథాన్ని మార్చుకొంటుందా ? అని ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి ఇలా జవాబిచ్చారు

"ఈ రిజర్వాయరు కట్టకూడదని మేము అనలేదు వరదల అనుభవం దృష్ట్యా మా నిర్ణయాన్ని పునఃపరిశీలిస్తాం"

ఇంకో అడుగు పెరిగితే పోలవరం జలమయమయ్యే ప్రమాదం

కొవ్వూరు, ఆగస్టు 5

అతివృష్టివల్ల పోలవరం ప్రాంతంలోని బసేరు, పులివాగు, జల్లేరు, ఎర్రకాల్వ, కొవ్వాడకాలువ మున్నగు కొండవాగులు బాగాపొంగిపొందువల్ల, ఇంచుమించు 20 వేల ఎకరాలలోని మెట్టపైరులు నష్టపడినట్లు 'విశాలాంధ్ర' ప్రత్యేక విలేఖరి తెల్పుతున్నాడు.

గోదావరి వరద ఇంకా హెచ్చుతూనే వున్నది ఈ వేళ కొవ్వూరువద్ద నది నీటిమట్టం 68 అడుగులు వుంది 1953 లో వచ్చిన పురుద్రక కరమైన వరద సమయంలో ఇక్కడ నది నీటిమట్టం 69 అడుగులు వుంది

గోదావరి వరద ఇంకొక అడుగు పెరిగితే, పోలవరం పట్టణం జలమయమై పోయే ప్రమాదంవుంది గోదావరి కరకట్టలలోపలనే ఈ పట్టణం వుంది

ఏటి గట్టు పొడవునా అధికారులు అహోరాత్రులు కాపలా ఏర్పాటు చేశారు

కొండవాగులు పొంగి పందుకల్లు పోలవరంలోను, కొవ్వూరు, తాడేపల్లిగూడెం తాలూకాలలోను, నిడదవోలు ఫిర్కాలలోని కొన్ని గ్రామాలలోను సుమారు 20 వేల ఎకరాలలో పంటలు దెబ్బతిన్నాయి

ఎర్రకాలువ వరదవల్ల కణుకు తాలూకాలోని కాంపేడు, కదితర గ్రామాలలోని పంటపొలాలు మునిగిపోయాయని కార్యక్షేత్రానికి కలెక్టర్ నేటి ఉదయం ఇక్కడనుంచి హుటాహుటిని అక్కడకు బయలుదేరి వెళ్లాడు

పంట అంతా పుచ్చుకుని నిలిపోయింది

పోలవరం ఫిర్కాలో అధిక వర్షాలలో ఊటలుపెట్టి ఇంతవరకు ఏపైరూ చేతికందలేదనే చెప్పాలి. ఇంటిలో వర్షాలు లేకుండావుంటే పెల రోజులకుగాని పొగుపనులు ప్రారంభించడం సాధ్యంకాదు. కేరడి, గడుబు ప్రాంతాలలోని దొన్నపంట చేనే భూములో పాటుచేసుకునే అవకాశం లేక, గడ్డి బలిసి చేతికొచ్చకుండా పోతున్నది

మూగాని (తరి) పంటలు కూడా పంటలకేలే అవకాశంలేదు అసలు తాలూకాలో నీటి నదులే తక్కువ చిన్న, పెద్ద వెలుపులన్నీ ఒక పెల రోజులుగా ఎడతెరపకుండా అలుపులు పారుతున్నవి అందువలన దుక్కిదున్నిన పొలాలు కాకడంవల్ల వరదలో డోక్కు పోయాయి. ఒంద్రు కుట్టి అంతా కొట్టుకుపోయినందువల్ల తరిపొలాలు మూడు కాలు గళ్ళదాకా పంటకు మళ్ళీరు ప్రజలు భయపడుతున్నారు వరి కాండ్లు చెడిపోయినవి తేసిన కాట్లు కొట్టుకపోయినవి

సూయజ్ సమస్య :

పశ్చిమ రాజ్యాల సూచనకు ఈజిప్టు ప్రత్యామ్నాయప్రతిపాదన

ప్రస్తుతం నాజర్ రూపొందిస్తున్నట్లు కెయిరో రాజకీయ పరిశీలకుల కథనం

కెయిరో, ఆగస్టు 4

సూయజ్ సమస్య శాంతియుత పరిష్కారానికి ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను రూపొందించే కార్యక్రమంలో ఈజిప్టు అధ్యక్షుడు కర్నల్ నాజర్ ప్రస్తుతం నిమగ్నమైవున్నట్లు నేటికాలి ఇక్కడ తెలియవచ్చింది

లండన్ సమావేశానికి మునుగా కెయిరోలోగాని, స్విట్జర్లండ్‌లోగాని మరొక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కర్నల్ నాజర్ సూచించవలదని తెలుస్తోంది

లండన్ సమావేశానికి బ్రిటన్ పంపిన ఆహ్వానాన్ని ఈజిప్టు తిరస్కరించటం భాయమని ఇక్కడి దౌత్య వర్గాలవారు అంటున్నారు

యుద్ధాన్ని ఎదుర్కొటానికైనా సరే సిద్ధపడి, కర్నల్ నాజర్ సూయజ్ కాలువ యాజమాన్యాన్ని నిలబెట్టుకోగలడని ఇక్కడి రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు

కాగా సూచించినట్లు కెయిరోలోగాని, స్విట్జర్లండులోగాని మరొక సమావేశం జరిగితే, అందులో సూయజ్ కాలువలో నౌకాయాన స్వేచ్ఛను పూర్తిహామీలిస్తూ కర్నల్ నాజర్ ప్రకటన చేయటానికి సిద్ధంగా వున్నాడని తెలుస్తోంది

ఎట్టి పరిస్థితులలోనూ సూయజ్ కాలువలో ప్రయాణంచేసే ఏ నౌకలను అటకాయించవద్దని ఈజిప్టు అధికారులకు కర్నల్ నాజర్ ఉత్తరువులు పంపించినట్లు కూడా తెలుస్తోంది

ఇది ఇలావుండగా, ఈజిప్టులోని బ్రిటిషువారుండేటట్లు చెందిన స్త్రీలను పిల్లలను ఈజిప్టునుంచి బ్రిటన్ కు పంపించడానికి బ్రిటిషువారు చురుకుగా ప్రయత్నాలు సాగిస్తున్నారు.

పనిలేని బ్రిటిషుపౌరులూ ఈజిప్టునుంచి తక్షణం బ్రిటన్‌కువచ్చివేయడం మంచిదని బ్రిటిషు ప్రభుత్వం ఇటీవల పలుమార్లు యిచ్చినసంగతి పాఠకులకు విదితమే

చైనా రాయబారితో అరబ్ లీగ్ కార్యదర్శి భేటీ

కొమ్మిది అరబ్ రాజ్యాలతో ఏర్పడిన అరబ్‌లీగ్ ప్రధానకార్యదర్శి అబ్దుల్ ఖాలేక్ హసూనా నేడు ఈజిప్టులోని చైనా రాయబారిని కలుసుకొని సూయజ్ సమస్యపై సమాలోచనలు జరిపారు

ముసాదిక్ విడుదల

మూడేళ్ళ జైలుశిక్ష అనుభవించిన అనంతరం

తెహరాన్, ఆగస్టు 4

ఇరాన్ మాజీ ప్రధాని డాక్టర్ మహమ్మద్ ముసాదిక్ మూడు సంవత్సరాల జైలుశిక్ష అనుభవించిన పిమ్మట నేడు లండన్‌లో నుంచి విడుదలయ్యారు

అబదాన్‌లో ఆంగ్లో - ఇరానియన్ ఆయిల్ కంపెనీని జాతీయం చేసిన డాక్టర్ ముసాదిక్‌పై రాజద్రోహ నేరం ఆరోపించి, 1953 డిసెంబరు 21వ తేదీన సైనిక న్యాయస్థానం ఆయనకు మూడేళ్ల జైలుశిక్షను విధించింది

సూయజ్ కాలువ అంతర్జాతీయ పరిశీలనకు పోవలసినదిగా పాకిస్తాన్ ఆహ్వానించింది

మాతృదేశ రక్షణకు ఈజిప్టు యువకుల దీక్ష

పశ్చిమ రాజ్యాల సైనిక సన్నాహాలకు సమాధానంగా

కెయిరో, ఆగస్టు 4

బ్రిటన్, ఫ్రాన్సులకు పొగిస్తున్న సైనిక సన్నాహాల దృష్ట్యా ఈజిప్టు ప్రభుత్వం దేశరక్షణకు సంసిద్ధం చేసిన కొన్ని జాగ్రత్తలు తీసుకొంటున్నది.

అత్యవసర పరిస్థితులు ఏర్పడితే, పౌరులందరూ పౌరరక్షణ నిబంధనలకు తమ తప్పకుండా పాటించాలని విజ్ఞప్తిచేసే పోస్టర్లను నేడిక్కడగోడలపైనుండా అంటించారు

పాఠశాల పౌరుల ప్రాణభద్రతకు తోడ్పడండి"అంటే విజ్ఞప్తి ఆపోస్టర్లపై ముద్రించబడింది

ఈజిప్టులోని అన్నిపట్టణాలలోనూ గ్రామాలలోనూ ఆటపాటలకు స్వస్తి చెప్పి సైనిక శిక్షణాలు జరుపుతున్నట్లూ, అనేకచోటులో యువకులకు సైనికశిక్షణ యిస్తున్నట్లు విదేశీ సమాచార్య ఉపకార్యదర్శి మేజర్ అబ్దుల్లాహేమా నేడు ప్రకటించారు

విదేశీ దురాక్రమణను అడ్డుకోడం కుగా ప్రతిఘటించటానికి ఈజిప్టులోని యావన్మంది యువకులు సమాయత్తపడుతున్నారని అయన వివరించారు

ఎనుక ఈజిప్టులోని 85 శాతంమంది ఈజిప్షియన్ పౌరులు కర్నల్ నాజర్‌కు నేడొక సందేశం పంపించారు జాతీయం చేయబడిన సూయజ్ కాలువకు తాము సర్వస్వం వొడ్డి కాపాడతామని వారు ఆ సందేశంలో శపథం చేశారు

షేక్ అబ్దుల్లా డిచెన్షన్‌ని కాశ్మీర్ ప్రభుత్వం తుదకు ఆమోదించి పాడిగుంది.

పశ్చిమ రాజ్యాలకు సిరియా హెచ్చరిక

యుద్ధానికైనా సిద్ధమేనని అమెరికాలోని సిరియా రాయబారి ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 4

ఈజిప్టుతో కలిసి సూయజ్ సమస్యపై పశ్చిమ రాజ్యాలతో యుద్ధం చేయటానికైనా సరే సిరియా సిద్ధంగా వుందని వాషింగ్టన్‌లోని సిరియా రాయబార కార్యాలయ డైరెక్టర్ ఫరీద్ నైనిడ్డీక్ నేడిక్కడ సూచించారు

సిరియా సైనిక బలాలు అంత బలవత్తరంగా లేవని, అయినప్పటికీ అవసరమైతే తాము గొల్లా పోరాటం సాగిస్తామని అయన నేడిక్కడ ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో హెచ్చరించారు.

సూయజ్ సమస్యపై యుద్ధాన్ని నివారించే కార్యవిధానాన్ని బ్రిటన్, ఫ్రాన్సులతో పాటు అమెరికా కూడా అనుసరిస్తున్నదని అయన ఆరోపించారు

అల్జీరియా నిర్మాణానికి పట్టిన రాజ్యాలు చేస్తున్న సహాయం నిలిపివేయడంవల్లనే సూయజ్ కాలువను ఈజిప్టు జాతీయం చేయవలసి వచ్చిందని అయన వివరించారు

సోవియట్, భారత రాయబారులతో నాజర్ చర్చలు

కెయిరో, ఆగస్టు 4

ఈజిప్టు అధ్యక్షుడు కర్నల్ నాజర్ నేడు మళ్లీ సోవియట్ రాయబారి కిరిలేవ్, భారతరాయబారి అలియార్ జంగ్‌తో వేరు వేరుగా కలుసుకొని సూయజ్ సమస్య పరిణామాలను గురించి సమాలోచనలు జరిపారు

గత 24 గంటలలోను భారత, సోవియట్ రాయబారులతో కర్నల్ నాజర్ సంప్రతించటం ఇదిరెండవసారి

కూనవరం వద్ద వరదల తీవ్రత

కూనవరం, ఆగస్టు 5

ఇక్కడ గోదావరి, కలిపిడుల ప్రవాహం తీవ్రరూపం దాల్చింది చుట్టుపక్కల గ్రామాలను వరదలు చేస్తున్నాయి వరద నీటిమట్టం 50 అడుగులు వుంది

ఐదు రోజులనుంచీ ఇక్కడకు రాకపోకలూ సరుకుల్లేవు వరదల సమాచారం వైర్‌లెస్ ద్వారా సేకరించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి

వెంకటాపురం, భద్రాచలం గ్రామాలు వరద ప్రమాదానికి తీవ్రంగా గురయ్యాయి అధికారులు రక్షణ చర్యలు విషయమై యోచిస్తున్నారు

హుజూర్‌నగరు తాలూకాలో వెట్టి, పరిపైర్ల నాశనం

హుజూర్‌నగర్, ఆగస్టు 4

కృష్ణాగుండేజిల్లా హుజూర్‌నగరు తాలూకాలో వాడాడు 1½ వెల రోజులుగా పడుతున్న అధికవర్షాలవల్ల వ్యవసాయ పంటలన్నీ దెబ్బతిని పోయినవి

కోదాడు, హుజూర్‌నగరు, కల్వల చెర్వు ఫిర్కాలలో కేవలం వైట్లు ముదురు, తేలికగా రెండు దఫాలుగా వేశారు కాని ముదురువేసిన ఈవరదగిలా ధూమం ఊటలు బెట్టుటవల్ల నిలబడుటకే అవకాశం లేకుండా పోయాయి తేలికగా వేసినవేసి ఏరులపాలు అయిపోయినందువల్ల తిరిగి వరి నారు పోసుకుంటున్నారు

విజయవాడవద్ద పశువైద్య కళాశాల

శ్రీ ఓబులరెడ్డి అభిమతం

విజయవాడ, ఆగస్టు 4

కేంద్రం ఇచ్చిన 50 లక్షల గ్రాంటుతో ఆంధ్రలో పశువైద్య కళాశాలను నూతన భవనాలుకట్టే విషయమై రాష్ట్రప్రభుత్వం త్వరగా ఆలోచిస్తున్నదని, త్వరలోనే స్థల నిర్ణయం జరుగుతుందని వ్యవసాయ శాఖామంత్రి శ్రీ కందుల ఓబులరెడ్డి గారు నిన్న ఇక్కడ తెలియజేశారు

ఈ కళాశాల విజయవాడవద్ద నెలకొల్పడం తన అభిరుచికుని ఆయన చెప్పారు విజయవాడ ఆంధ్రకేంద్రమవ్వడం వుండటం, ఈ ప్రాంతంలో పశుసంపద విశేషంగా వుండటం అందుకు కారణాలన్నారు

పశువైద్యకళాశాలకు భవనాలు కట్టడం వెంటనే ప్రారంభించాలని అధ్యక్షక్షుడు అనేక ప్రజాసంస్థలవారు, వ్యక్తులు ఆయనకు విందిలించారు, గుంటూరుజిల్లా నీలాపకరంలో ప్రస్తుతం ప్రభుత్వపశువు 200 ఎకరాలు వుదని, అది పశువైద్య కళాశాలకు చాలా అనువుగా వుందని సూచించారు గుంటూరు జిల్లా కాపట్లూరు కాస్త్రారంగా వుంచిన పశువైద్య కళాశాలను అక్కడికి తరలించడానికై సత్వర చర్యలు తీసుకోవాలన్నారు కేంద్రం యిచ్చిన 50 లక్షల గ్రాంటును రాష్ట్రప్రభుత్వం వ్యవసాయకోసం వినియోగించుకోవాలని, విలంబన జరుగకుండా చూడాలని హెచ్చరించారు

పశువైద్యకళాశాలకవ్యయం, పశుపోషణాక్షేత్రం, ఒకపెద్ద ఆస్పత్రి అవసరమనుకుంటే విజయవాడవద్ద పుల్లపేటలో విజయవాడ అంధ్రప్రదేశ్ రాజధానిగా వుండటం చాలా అనువుగా వుంటుందన్నారు

ద్విభాషారాష్ట్రం

బొంబాయిపై కేంద్రమంత్రి వర్గం నిర్ణయించినట్లు ఢిల్లీలో వదంతి

న్యూఢిల్లీ, ఆగస్టు 5

సంయుక్త మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలను రెండింటినీ కలిపి, ద్విభాషారాష్ట్రంగా ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి వర్గం నిర్ణయించినట్లు ఇక్కడ రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

గూడూరు వైస్ చైర్మన్‌గా శ్రీ సి. సి. సుబ్బయ్య

గూడూరు, ఆగస్టు 4

ప్రజా సేవాసంఘం అధ్యక్షుడు శ్రీ సి. సి. సుబ్బయ్యగారు నేడు గూడూరు మున్సిపల్ కౌన్సిల్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైనారు ఈయనకు 9 ఓట్లు రాగా, ఈయనతో పోటీ చేసిన పొరకమితి అభ్యర్థి ఓరూరు హోసింగా హెచ్చారికి 8 ఓట్లు మాత్రం వచ్చాయి

శ్రీ సి. సి. సుబ్బయ్య స్థానిక కమ్యూనిస్టు నాయకుడు

లండన్ సమావేశంలో పాకిస్తాన్ పాల్గొంటుందట

కరాచీ, ఆగస్టు 4

ఈ నెల 16 వ తేదీన సూయజ్ సమస్యపై లండన్‌లో జరుగుతోన్న 24 దేశాల సమావేశంలో పాల్గొనటానికి పాకిస్తాన్ ప్రభుత్వం నేడు నిర్ణయించిందని తెలుస్తోంది

"అణ్వస్త్ర పరీక్షలను ఇకనైనా ఆపండి"

అమెరికా మతసంస్థలఅభ్యర్థన

న్యూయార్క్, ఆగస్టు 5

అణ్వస్త్ర పాటవ పరీక్షలను ఇకనైనా ఆపండిఅంటూ అమెరికాలోని వివిధ సమితి నేడు అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌కు, సోవియట్ ప్రధాని బుల్గానిన్‌కు విజ్ఞప్తి చేసింది

ఒకవేళ అలాంటి పాటవపరీక్షలను జరపటమే తప్పని పరిస్థితి అయితే, వాటిని అమెరికా ఖండంలోనే జరపకుండా అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌ను ఆ సమితి కోరింది

యుద్ధాన్ని నిరోధించే 12 దేశ ప్రతినిధులు ఆ సమితిలో సభ్యులుగా వున్నారు

అణ్వస్త్ర పాటవపరీక్షలను నిషేధిస్తూ బ్రిటన్, అమెరికా, సోవియట్ యూనియన్ ప్రకటించాలని కూడా సోవియట్ విదేశాంశాఖ మంత్రి షెపిలోవ్ ఇటీవలే ఒక ప్రకటన చేసినవిషయం పాఠకులకు విదితమే

మద్రాసు మోటార్ కార్మిక ప్రభుత్వ నిధులతో ఆధునికరణ ఫిల్మ్ థియేటర్‌ని నిర్మించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది

1956 ఆగస్టు 6 సోమవారం
దుర్ముఖినామ సంవత్సర
ఆషాఢ బహుళ
అమావాస్య సా. 4-53
పుష్యమి ప. 12-5

విశాలాంధ్ర

సోమవారం 6 8-56

సామ్రాజ్యవాదుల మోసపు టెత్తులు

"నాజర్ చర్యను ప్రతిఘటించకుండా వదలిపెడితే, అంతర్జాతీయ వ్యవస్థ కూలిపోవడానికి దారితీయడమే అవుతుంది. అంతర్జాతీయ వ్యవస్థపైనే ప్రపంచ ప్రజల భద్రత, శ్రేయస్సు ఆధారపడి వుంది

"సూయజ్ కాలువను కేవలం ఈజిప్టు, స్వప్రయోజనాల కొరకు ఉపయోగించుకో, నివ్వడం సహించరాని విషయం"

అంటూ అమెరికన్ విదేశాంగమంత్రి డల్లెస్ టెలివిజన్ ఉపన్యాసంలో చెప్పాడు ఆంగ్లో-ఫ్రెంచి-అమెరికన్ విదేశాంగమంత్రుల సంయుక్త ప్రకటన అనంతరం డల్లెస్ ప్రపంచ ప్రజలకు చేసిన హితోపదేశ'మిది.

"సూయజ్ కాలువ అంతర్జాతీయజలమార్గం, దీనిపై ప్రపంచ వర్తకం, భద్రత ఆధారపడివున్నాయి. 1888 ఒడంబడికలో సంతకం చేసిన వారందరి, బాధ్యతదార్లందరి ప్రయోజనాలకు బాధ్యత వహించిన బ్రిటను చేతుల్లోనుండి ఈ అంతర్జాతీయ సంస్థను ఏకపక్ష నిర్ణయంతో స్వాధీనం చేసుకోవడంలో కేవలం నిరంకుశత్వం ఇమిడివుంది"

అని త్రిపక్ష సమావేశానంతరం విడుదలచేసిన సంయుక్త ప్రకటనలో సామ్రాజ్యవాదులు నీతులు వల్లించారు

అనగా సూయజ్ కాలువను ఈజిప్టు ప్రభుత్వం జాతీయం చేయడం, తన దేశంలోని కంపెనీని స్వాధీనం చేసికోడం వంటిదికాదనీ, అంతర్జాతీయ రహదారీ మార్గాన్ని హస్తగతం చేసుకొని ప్రపంచవర్తకాన్ని, భద్రతను విచ్ఛిన్నంచేసే నిరంకుశచర్య అనీ చిత్రించడానికి సామ్రాజ్యవాదులు కావత్రయపడుతున్నారు. హీత జోధలు, నీతిసూత్రాల చాటున తమ దుష్ట ఆలోచనలను వలస ప్రజల సర్వంసహాధికారాన్ని మంటగలిపే ప్రయత్నాలను కప్పిపెట్టాలని అవస్థపడుతున్నారు.

వాస్తవానికి తన దేశంలో వున్నసూయజ్ కంపెనీని జాతీయంచేసే హక్కు ఈజిప్టు ప్రభుత్వానికుంది. నష్టపరిహారమిచ్చి ఆ కంపెనీని స్వాధీనం చేసికోడానికి నిర్ణయించడం ద్వారా ఈజిప్టు ప్రభుత్వం తన సర్వం సహాధికారాన్ని విరూపించుకుంది. కాలువలో యథాప్రకారం నౌకల రవాణాకు అవకాశమిస్తామని ఈజిప్టు ప్రభుత్వం ప్రకటించింది తలపొగరువల్ల తమ ఓడలు సూయజ్ కాలువకుండా వెళ్ళరాదనీ, ఆఫ్రికా ఖండం చుట్టి వెళ్ళాలనీ, నిర్ణయించుకున్న వారివి మినహా తక్కిన నౌకాయానంఎప్పటివలే సాగుతూనే వుంది అందుచేత ప్రపంచవర్తకానికి, భద్రతకు ఏవిధమైనకష్టం వాటిల్లలేదు సామ్రాజ్యవాదులు దురాక్రమణకు పూనుకుని మరో యుద్ధమనే పూబిలోకిదించితే తప్ప, భవిష్యత్తులోకూడ ఈజిప్టు ఆధ్వర్యంలో వున్నప్పటికీ సూయజ్ కాలువ ప్రపంచ జలమార్గంగా సంపూర్తిగా వినియోగపడుతుంది

అందుచేత సామ్రాజ్యవాదుల వుక్రోషానికి కారణం ప్రపంచ జలమార్గం మూతపడిపోతుందనే భయం కానేకాదు ప్రపంచ భద్రతను కాపాడాలనే సుహృద్భావమూ కాదు తమ చేతుల్లో వందయేళ్ళుగా వున్న కంపెనీ పోతూందనీ, లాభాలు తమకు దక్కవనీ, ప్రపంచ జలమార్గాన్ని తమ చేతుల్లో వుంచుకొని వలస దేశాల ప్రజలపై పెత్తనం వహించే అవకాశం పోతూందనీ మాత్రమే సామ్రాజ్యవాదులు యిల్లా వాపోతున్నారు ప్రపంచ వర్తకాన్ని, భద్రతను రక్షించడానికే తాము ఏదో ఒక చర్యతీసికోవలసి వుంటుందని దొంగకబుర్లు చెబుతున్నారు.

సూయజ్ కాలువ పాత చరిత్రను ఒకసారి గుర్తుచేసికుంటే సామ్రాజ్యవాదులు ఏ విధంగా ఈ కాలువను స్వప్రయోజనాలకు వినియోగించుకున్నారో తేటతెల్లమవుతుంది.

మొదటి ప్రపంచ యుద్ధంలో జర్మనీ మిత్రమండలివారు తమ నావలకు మాత్రమే సూయజ్‌నుఉపయోగించుకుని, ఇతరులకు మూసివేశారు రెండోయుద్ధ కాలంలో కూడ జర్మన్ సేనలు సూయజ్‌ను సమీపించితే కాలువను బంద్ చేస్తామని బ్రిటిష్ ప్రభుత్వం అమెరికన్ అధ్యక్షుడు రూజ్వెల్టుకు హామీ యిచ్చింది. 1888 ఒడంబడికలో సంతకం చేసిన రష్యాకు వ్యతిరేకంగా నిర్మించదలచుకున్న బాగ్దాద్ కూటమిలో చేరవలసిందని సామ్రాజ్యవాదులు 1954 లో ఈజిప్టును ఒత్తిడి చేశారు.

పై చర్యలన్నీ సామ్రాజ్యవాదులు కేవలం తమ స్వార్థ ప్రయోజనాల నిమిత్తమే సూయజ్ కాలువను వినియోగించుకున్నారని రుజువు చేస్తాయి. అంతర్జాతీయ జలమార్గంగా ప్రపంచ వర్తకాన్ని రక్షించే పరమాశయంతో వారెన్నడూ ప్రవర్తించలేదని నిరూపించుకాయి.

అంతేకాదు సూయజ్ కాలువ త్రవ్వకంనాటి చరిత్రకు వెళ్ళితే సామ్రాజ్యవాదుల బండారం మరింత స్పష్టంగా బయటపడుతుంది

ఈజిప్టు రాజైన సయ్యద్ పాషాను ప్రోత్సహించి, సూయజ్ భూసంధి గుండా కాలువను తవ్వటద్వారా ఎర్ర సముద్రాన్ని మధ్యధరా సముద్రాన్ని కలపాలని ఫ్రెంచి సామ్రాజ్యవాదులు 1854 లో ప్రయత్నించారు. ఐతే ఫ్రాన్సుతో తమకున్న వైరుధ్యాలవల్ల బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ఆపథకాన్ని వ్యతిరేకించారు. కాని 1857లో భారతదేశంలో సిపాయితిరుగుబాటును అణచడానికి బ్రిటిష్ సైన్యాలను తన దేశంనుండితీసుకువెళ్లడానికి సయ్యద్ పాషా అనుమతించినందున సూయజ్ కాలువ తవ్వడానికి బ్రిటన్ తరువాత అంగీకరించింది. 20 లక్షల పౌన్లు అప్పుయిచ్చి, 80 లక్షలకు సయ్యద్ పాషాచేత రుణపత్రాలను బ్రిటను, ఫ్రాన్సులు వ్రాయించుకున్నాయి. ఈజిప్టు భూభాగంపై ఏర్పరచిన సూయజ్ కాలువ కంపెనీ అధ్వర్యాన ఫ్రెంచి ఇంజనీర్ల సాయంతో కాలువ త్రవ్వబడింది.

తరువాత 1875 లో ఈజిప్టు అప్పు తీర్చలేదనే సాకుతో దానికున్న 1776602వాటాలను బ్రిటిషు ప్రభుత్వం 4 కోట్ల 7 లక్షల పౌన్లకు కొనివేసింది

పార్లమెంటుఅనుమతి లేకుండానే యిలా కొన్నందుకు ప్రతిపక్షం ఆక్షేపించగా బ్రిటిషు ప్రధానిడిజ్రాయిలీ సమాధానం చెబుతూ "ఇండియన్ సామ్రాజ్యాన్ని మనక్రింద శాశ్వతంగా వుంచుకోటానికి సూయజ్ కాలువ మనకు అత్యవసరం. అందుకొరకే అతిత్వరగా దీనికొన్నాము"ని చెప్పుకున్నాడు. అంటే ప్రపంచ జలమార్గాన్ని రక్షించడానికి గాక సామ్రాజ్య రక్షణకు, వలసప్రజలను బానిసత్వంలో అణచిపెట్టి వుంచడానికి మాత్రమే బ్రిటిషుప్రభుత్వం సూయజ్ కంపెనీలో భాగాలను కొన్నదని నిర్ధారణవుతుంది గదా!

ఈజిప్టు రాజగు ఇస్మాయిల్ పాషానుమోసపుచ్చి సూయజ్ కంపెనీని సర్వ హక్కులతో 99 సంవత్సరాల కాలుకు సామ్రాజ్యవాదులు హస్తగతం చేసుకున్నారు అప్పటినుంచీ నేటివరకు ఈ కంపెనీలో వాటాదార్లుగా వున్న సామ్రాజ్యవాదులు విపరీత లాభాలు గడించుతున్నారు

భోగలాలసులైన రాజులను మోసపుచ్చి - ఈజిప్టు ప్రజల చెమటతో, ధనంతో నిర్మించబడిన సూయజ్ కాలువపై పెత్తనం సంపాదించిన సామ్రాజ్యవాదులు తామేదో ప్రపంచ జలమార్గ రక్షణకు దీక్షవహించినట్లు శ్రీరంగనీతులు చెప్పడం సాహసమేననాలి

అయితే చైతన్యవంతులైన ప్రపంచ ప్రజలు సామ్రాజ్యవాదుల కుంటిసాకులనునమ్మరు సూయజ్ కాలువను జాతీయం చేసిన ఈజిప్టు చర్యను, సర్వం సహాధికారాన్ని బలపరుస్తారు సామ్రాజ్యవాదుల కుట్రలను ఓడించేందుకు ఈజిప్టు ప్రజలకు సర్వవిధాలసాయపడితీరుతారు

రష్యా - జపాన్ శాంతి సంప్రతింపులు

దీవుల విషయమై ప్రతిష్టంభన

మాస్కో, ఆగస్టు 3

సోవియట్ స్వాధీనంలోనున్న కురైల్ తదితర దీవులను తమకు తిరిగి అప్పగించాలని జపాన్ కోరగా సోవియట్ ప్రభుత్వం నిరాకరించింది

గత మంగళవారం నుండి పుధయశేళాలుపక్ష శాంతి సంప్రతింపులు ఇక్కడ సాగుతున్నాయి జపాన్ విదేశాంగమంత్రి షిగెమిట్సూ సోవియట్ విదేశాంగ మంత్రి షెపిలోవ్ ఈ చర్చలలో పాల్గొంటున్నారు

ఈ దీవులసమస్య యాల్టా సమావేశంలోనే తేలిపోయిందని, యిక ఈ విషయమై మాట్లాడ్డానికి వీల్లేదని సోవియట్ చెబుతున్నట్లు షిగెమిట్సూ నేడు పత్రికా విలేఖరులకు చెప్పారు ఇంకా సంప్రతింపులకు అవకాశం వున్నదా అని ప్రశ్నించగా "ఇంకా వాదించవలసి వుంటుంది" అని అన్నారు

జపాన్ యుద్ధఖైదీల విషయంలో శిక్షలు పూర్తిచేసిన 114 మంది జపానీలను షెపిలోవ్ తమకు అందజేశారన్నారు వీరందరూ త్వరలో విడుదల అవుతారని చెప్పారన్నారు

మద్రాసురాష్ట్రంలో ప్రతిజిల్లాలో ఎస్ ఎస్ ఎల్ సి పరీక్షలలో ప్రథమ ద్వితీయస్థానాలు సంపాదించే హరిజన విద్యార్థులకు ప్రభుత్వం బహుమానాలు యిస్తుంది

జాగీరు, దివానీ గ్రామాల్లో ఒకేరకమైన భూమిపన్ను

హైద్రాబాదు శాసన సభలో ప్రంటు సభ్యుని తీర్మానం

(విశాలాంధ్ర విలేఖరి)

హైద్రాబాదు, ఆగస్టు 3

రాష్ట్రంలోని భూమి పన్నులను ఆంధ్రప్రాంతపు పన్నులతో సమానస్థాయికి కొనిరావాలనీ, జాగీరు గ్రామాలపన్నులను దివానీగ్రామాలతో సమానస్థాయికి తేవాలనీ, భూమిపన్ను ధనికులకు ఎక్కువ, పేదలకు తక్కువగా ఉండేటట్లు క్రమానుగతంగా విధిస్తూ ప్రాథమిక కమతాన్ని పన్నునుంచి మినహాయించాలనీ ప్రంటు సభ్యుడు శ్రీ ఉప్పల యల్బూరు నేడు శాసన సభలో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు

ఆ తీర్మానంలో ఇలా వుంది

"రాష్ట్రంలోని భూమి పన్నుల విధానాన్ని, మదింపు విధానాన్ని మార్చవలసివుందని సభ వారు అభిప్రాయపడుతున్నారు జాగీరీ భూముల పన్నును ఇప్పుడు ఆంధ్ర రాష్ట్రంలోని పన్నుల స్థాయికి కొనిరావాలి ఇక్కడి జాగీరీ పన్నులలో అక్కడి పన్నులు సగం లేదా మూడవవంతు మాత్రమే వున్నాయి రెండు మూడు జాగీరు గ్రామాల భూమి పన్నును దివానీ గ్రామాల స్థాయికి తగ్గించాలి ఆ గ్రామాల బకాయిలను మాపుచేయాలి మూడు ఆదాయపు పన్నులాగే భూమిపన్నును కూడా క్రమానుగతంగా విధిస్తూ, ప్రాథమిక కమతంగల వారిని పన్ను నుంచి మినహాయించాలి"

ఈ తీర్మానాన్ని శ్రీ యల్బూరు తరపున శ్రీ కె వెంకట రామారావుగారు ప్రతిపాదిస్తూ, తెలంగాణాలో తరి భూముల పన్ను 15 రూపాయల నుంచి 80 రూపాయల వరకూ వుందన్నారు ఇంతకన్న పారదంతైన కృష్ణా, గోదావరి భూములకు వున్న పన్నుకన్న యిది ఇట్టింపు వుందన్నారు క్రమానుగతపన్ను కాజాఖాని కరాచీ కాంగ్రెసు చేసిన తీర్మానాన్ని ఏ కాంగ్రెసు ప్రభుత్వమూ అమలు జరపక పోవడం అన్యాయం అన్నారు గద్దెఎక్కిన తర్వాత గత తీర్మానాలను విస్మరించడం మంచిది కాదన్నారు

శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డిగారు తెలంగాణా ప్రజలంగిస్తూ ఇప్పుడు మంత్రులుగావున్న కొండా వెంకట రంగారెడ్డిగారు ఆంధ్ర మహాసభ భాధ్యతాయుత స్థానంలో వుండిచేసిన తీర్మానాలను గుర్తుతెచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ రంగారెడ్డిగారే ఆనాడు ఆంధ్రమహాసభ తరపునుండి మద్రాసువెళ్లి అక్కడి పన్నుల విధానాన్ని పరిశీలించి వచ్చి ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించిన సంగతి గుర్తుకు తెచ్చారు

శ్రీ ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డిగారు మాట్లాడుతూ, తెలంగాణాలో 18 నుంచి 20 లక్షలఎకరాలవరకు జాగీరీ సేద్యం వుందన్నారు ఇందులో కాల్వల క్రింద సుమారు 14 లక్షలు, బావులక్రింద 4 నుంచి 5 లక్షల ఎకరాలవరకూ వుంటుందన్నారు. నీటి వసతులు చిన్న జాగీర్దారులకు అన్న విచక్షణ లేకుండా ప్రభుత్వం పన్ను విధిస్తూందన్నారు

కొద్దిరోజుల్లో ఆంధ్ర - తెలంగాణాలు ఏకం కాబోతున్నాయనీ, అలాంటప్పుడు అక్కడ ఇక్కడా పన్నులను ఒకే స్థాయికి తేవడం ఉచితమనీ అన్నారు

ప్రంటు సభ్యులు శ్రీ అనంతరాములు రెడ్డిగారు, జంగప్పల్లి ఆనందరావుగారు కూడా తెలంగాణా పన్నుల విధానంలో గల అక్రమతలను విపులంగా వివరిస్తూ ప్రసంగించారు

నిజామాబాదు కాంగ్రెసు సభ్యుడు శ్రీ దాదర్ పలనేక్ ప్రసంగిస్తూ, హైద్రాబాదు రాష్ట్రంలోని పన్నుల విధానం బొంబాయి పన్నుల విధానాన్ని పోలివుందనీ, బొంబాయితో పోల్చి చూస్తే ఇక్కడి పన్నులు తక్కువగానే వున్నాయనీ అన్నారు

కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఘోసీ కర్ ప్రసంగిస్తూ రాష్ట్రంలో పన్నులు తగ్గించవలసిన అవసరం చాలా వుందన్నారు తాము తీర్మానంతో పూర్తిగా ఏకీభవిస్తున్నామన్నారు

స్వతంత్రసభ్యుడు శ్రీ కొండల రెడ్డిగారు ప్రసంగిస్తూ దామాషాయిన పన్నులు ప్రత్యక్షంగా కన్పిస్తూ వుంటే దాన్ని గురించి చర్చలూ తర్కమూ అసలు అవసరమేమిటని ప్రశ్నించారు అసలు పోలీసుచర్య జరిగిన సమయంలోనే పన్నులను తగ్గించవలసిందనీ, అలాంటిది ఎనిమిది సంవత్సరాలవరకుఉపేక్షించడమేతప్పనీ అన్నారు ఇక ఇప్పుడు దాన్ని గురించి అసలు చర్చ జేయకన్నారు రాష్ట్రాలలోని పన్నులవిధానం నిజంగా ఈప్రభుత్వానికి పెద్దకళంకం అన్నారు.

రెవెన్యూమంత్రి రంగారెడ్డిగారు సమాధానం ఇస్తూ ఇక్కడ జరిగిన జాగీరు సంస్కరణలు బహుశా భారతదేశంలో ఎక్కడాకూడా జరిగి వుండవన్నారు

ప్రజా ప్రభుత్వం అంటే పన్నులు పెంచే ప్రభుత్వమే కాని తగ్గించే ప్రభుత్వం కాదన్నారు ఆంధ్ర ప్రభుత్వంకూడా తమ భూమి పన్నులను తెలంగాణా స్థాయికి కొనిరావాలని ఆలోచిస్తూవుంటే, ఇక్కడి పన్నులను అక్కడి స్థాయికి తగ్గించమనడం అవివేకం అన్నారు

రేపు తెలంగాణా కాన్సిల్ ఏర్పడుతుందనీ తెలంగాణా ఆదాయంతో తెలంగాణా అభివృద్ధిని సాధించవలసి వుందనీ, అలాంటప్పుడు తెలంగాణా ఆదాయాన్ని తగ్గిస్తే ఇక అభివృద్ధి ఎక్కడిది అని ఆయన ప్రశ్నించారు

మంత్రి ప్రసంగం ఇంకా ముగియకముందే సభ సోమవారానికి వాయిదా పడింది

కల్లుగీత సహకార సంఘాల రిజిస్ట్రేషన్

మంత్రులు కలిగిస్తున్న అవరోధాలు

హైద్రాబాదు, ఆగస్టు 3

కల్లుగీత పనివారు సహకార సంఘాలు ఏర్పరచుకొంటే, వారికి ఇజారా ఇవ్వడం విషయంలో సర్వ సౌకర్యాలు కల్పించగలమని వాగ్దానాలు చేసినకూడా తీరా సహకార సంఘాలు ఏర్పడేసరికి వాటి రిజిస్ట్రేషనుకు కూడా పరోక్షంగా అడ్డంకులుకల్పిస్తున్నారు మంత్రిగారి ఈ వైఖరి కల్లుగీతవారి పురోభివృద్ధికి విఘాతంగా వుంది దీనివల్ల వందలాది గీత కార్మికులు నిరాశతో ఆందోళన చెందుతున్నారు ఇజారా పాటలు చేజే ప్రారంభమౌతున్నాయి అలాంటి స్థితిలో మంత్రిగారి ఈ వైఖరి చాలా అధ్వాన్తరకరముగా వుంది అందువల్ల ఈ విషయాన్ని చర్చించడానికి సభాకార్యక్రమాన్ని వాయిదా వేయాలి

తీర్మానంపై శ్రీ లక్ష్మీనరసింహారెడ్డిగారు ప్రసంగిస్తూ, రాష్ట్రంలో సహకారోద్యమాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న అనేక ఉదంతాలను పేర్కొన్నారు అలాంటిది కల్లుగీత సహకార సంఘాలకు మంత్రిగారు సౌకర్యాలు నిరాకరించడం ప్రభుత్వ విధానానికే విరుద్ధమని అన్నారు మూసుకోబోతున్న కిందట రిజిస్ట్రేషనుకు సుముఖంగావున్న అధికారులు మంత్రి దగ్గర నుంచి ఏం ఆదేశం వచ్చిందో కాని హఠాత్తుగా విముఖత చూపుతున్నారన్నారు

మంత్రి రంగారెడ్డిగారు ఇందులో అత్యవసర విషయం ఏమీ లేదనీ, కాస్త్రదూసహకారసంఘాలకు ఇజారా ఇస్తానని వాగ్దానం చేయలేదనీ చెప్పారు వ్యక్తులకు ఇచ్చినట్లే సహకారసంఘాలు కూడా పాడుకోవచ్చునని, కాని ఇది సహకారసంఘాలకు లాభసాటి కాదు అని అన్నారు

రజిస్ట్రేషనుకు మీరు ఆటంకం కల్పిస్తున్నారా అని స్పీకర్ అడుగగా అందుకు తన ఆటంకం ఏమీలేదని మంత్రిగారన్నారు ప్రతిపక్ష సభ్యులు ఎన్ని ప్రశ్నలు వేసినా మంత్రిగారు వినిపించుకోలేదు

స్పీకరు తీర్మానాన్ని త్రోసిపుచ్చారు

మరాట్వాడా యూనివర్సిటీ బిల్లు

అనంతరం ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి డి దేశపాండే మరాట్వాడా యూనివర్సిటీ బిల్లు ప్రతిపాదనకు అనుమతి కోరారు మరాట్వాడా కొత్త యూనివర్సిటీ వుండవలసిన ఆవశ్యకతను వివరిస్తూ ఆయన దీర్ఘప్రసంగం చేశారు విద్యామంత్రి శ్రీ ఎల్బోచే దానికి సమాధానం చెపుతూ ఈ సమస్యను సమాలోచించడానికి ఒక నిపుణుల కమిటీని నియమించామనీ, వారి నివేదిక వారంరోజులలో అందగలదనీ, ఆ తర్వాత ప్రభుత్వం ఒక నిర్ణయం చేస్తుందనీ చెప్పాను. అంతా సక్రమంగావుంటే ప్రభుత్వమే ఇలాంటి బిల్లు తేగలదనీ కనుక ఇప్పుడీ బిల్లుతో ఎందరపాటు కాగలదనీ అన్నారు మంత్రి సమాధానం విన్నమీదట శ్రీ దేశపాండే తమ బిల్లు ప్రతిపాదన నోడ్దేశాన్ని విరమించుకొన్నారు.

"సైనిక సన్నాహాలు ప్రమాదకరం"

'మాంచెస్టర్ గార్డియన్' పత్రిక హెచ్చరిక

లండన్, ఆగస్టు 4

సూయజ్ సమస్యపై బ్రిటను, ఫ్రాన్సుదేశాలు కనుక సైనిక చర్యలు తీసుకొంటే ప్రపంచంలోని అత్యధిక దేశాలను దూరంచేసుకోవలసి వుంటుందని "మాంచెస్టర్ గార్డియన్" పత్రిక నేడు హెచ్చరించింది

ఉత్తరాఫ్రికాలోని క్లిష్ట పరిస్థితులు నుంచి బయటపడటానికే ఫ్రాన్సు సూయజ్ విషయంలో ఇంత తీవ్ర వైఖరిని అవలంబిస్తున్నదని "డెయిలీ హెరాల్డ్" పత్రిక వ్రాసింది

సూయజ్ కాలువను అంతర్జాతీయ ఆధిపత్యంలో వుంచేందుకు అవసరమైతే సైనిక చర్యలుకూడా ప్రయోగిస్తామని లండన్, పారిస్ నగరాల నుంచి చేయబడుతున్న హెచ్చరింపులకల్ల పశ్చిమ రాజ్యాలలో ఎక్కువ సన్నాహాలు జరుగుతుందని "మాంచెస్టర్ గార్డియన్" పత్రిక హెచ్చరించింది

తటస్థప్రయోగ కార్యనిర్వాహాన్ని సోవియట్ యూనియన్, భారతదేశాలు తిరస్కరిస్తాయనీ, బహుశా లండన్ సమావేశానికి ఆహ్వానించబడిన వాటిలో ఎక్కువ దేశాలు కూడా ఆ కార్య నిర్వాహాన్ని తిరస్కరించినా తిరస్కరించవచ్చునని ఆ పత్రిక వ్రాసింది.

వర్తకుని హత్యకు యత్నం

వెంకటగిరి, ఆగస్టు 3

వెంకటగిరి పురాలు వర్తకుడు శ్రీ వెంజి ముత్తప్పరెడ్డిగారు నిన్నరాత్రి బజారు వీధిలోని తన మేడ పరంబాలో నిద్రిస్తుండగా సుమారు 2½ గంటలప్పుడు ఎవరో తుపాకితో కాల్చారు తుపాకిగుండు అతనికుడికొమ్ముభాగం చీల్చుకొని వీపుగుండా వెళ్ళింది. వెంకటగిరిలో ఇట్టి దుర్ఘటన జరగడం ఇదే మొదటిసారి

శ్రీ ముత్తప్పరెడ్డిగారు ప్రస్తుతం నెల్లూరుజిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అతనిపై మరణ కాబోయ్యాలం తీసుకోబడింది

పోలీసులు నేరం దర్యాప్తుచేస్తున్నారు (వి వి)

మరమగ్గాల కోటా

కేంద్రంనుండి రాబట్టి తీరుతామని శ్రీ కళా వెంకట్రావు

కర్నూలు, ఆగస్టు 4

కేంద్రం ఇప్పటివరకు మరమగ్గాలను కాబట్టుకోవడం తప్పదని, అలా చేయకపోతే మనం వెనకబడి పోతామని ఆంధ్ర పత్రికల కాబినెట్ మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు నేడిక్కడ పత్రికల వారితో చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు ఇటీవల నిడుబ్రోలులో మాట్లాడుతూ ఆంధ్ర ప్రభుత్వం మరమగ్గాలకు వ్యతిరేకమని చెప్పారు. రాష్ట్రంలోని చేనేత కార్మికులు మరమగ్గాల సంఖ్య పెంచడానికి వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న విషయం పాఠకులకు విదితమే. (వి. వి)

ఆంధ్ర ప్రజాపార్టీ నూతన అధ్యక్షుడు

శ్రీ బత్తిన రామకృష్ణారెడ్డి గారి ఎన్నిక

గుంటూరు, ఆగస్టు 5

ఆంధ్రప్రజాపార్టీ అధ్యక్షులుగా శ్రీ బత్తిన రామకృష్ణారెడ్డిగారు ఎన్నికయ్యారు ఓటింగ్ రహస్యంగా జరుపబడింది.

నిన్న ఇక్కడ శ్రీ పైడా వెంకట నారాయణగారి (ఎం. పి.) అధ్యక్షతన పార్టీ కార్యవర్గం సమావేశమైంది

అధ్యక్షులుగా శ్రీ పైడా వెంకట నారాయణగారి పేరుమాత్రమే సూచింపబడింది. ఓటింగ్‌లో శ్రీ బత్తిన రామకృష్ణారెడ్డిగారు ఎన్నికయ్యారు.

రామన్న పార్లమెంటు ఎన్నికలలో తమ కార్యక్రమం రూపొందించడానికిగాను శ్రీ బత్తిన రామకృష్ణారెడ్డి, శ్రీ పైడా వెంకట నారాయణ, డాక్టర్ ఎ. వి. నాగేశ్వరరావు, డాక్టర్ ప్రకాశచంద్రతపతి, డాక్టర్ టి. వి ఎస్ పలపతిరావుగార్లతో ఒక ఉపసంఘాన్ని నియమించారు

తెలంగాణా ప్రాంతంలో ప్రజాపార్టీని అగ్రపైజు చేయడానికి అధ్యక్షునికి అధికార మిచ్చారు

'అశోకమెహతానుపార్టీ నుండి తొలగించాలి'

ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గానికి బొంబాయి కమిటీ సూచన

(విశాలాంధ్ర విలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 4

ద్విభాషా రాష్ట్రసూచన చేసిన శ్రీ అశోకమెహతాను పార్టీనుండి తొలగించాలని బొంబాయి కమిటీ ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గాన్ని కోరినట్లు తెలియవచ్చింది.

నేడిక్కడ సమావేశమైన ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం బొంబాయి ద్విభాషారాష్ట్ర ప్రతిపాదనను గురించి చర్చించవలసిన యానిట్టుకు వదలిపెట్టింది

అందుకల్ల ద్విభాషా రాష్ట్ర సమస్యపై అలాంటి స్వాతంత్ర్యమే మహారాష్ట్రయూనిట్‌కు ఇవ్వబడుతుందని తెలియవచ్చింది.

మహారాష్ట్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్ ఎం జోషీ రేపు ఉదయం ఇక్కడకు వస్తారని భావించబడుతున్నది అప్పటివరకు ఈప్రతిపాదనపై చర్చ ఆపి వుంచబడుతుందని అంటున్నారు

పరయుక్త మహారాష్ట్ర సమితి అధ్యక్షుడు హోదాలో శ్రీ జోషీ నేటి ఉదయం బొంబాయిలో ఒక ప్రకటన చేస్తూ ద్విభాషా రాష్ట్ర సూత్రాన్ని వ్యతిరేకించారు

ఈ ద్విభాషారాష్ట్ర ప్రతిపాదనను మహారాష్ట్ర, బొంబాయిపార్టీ కమిటీలు ఆమోదించజాలవని మహారాష్ట్రకుచెందిన ప్రజాసోషలిస్టుపార్టీ ప్రముఖ నాయకుడొకరు అంతరంగిక చర్చలలో చెప్పారట

శ్రీ అశోకమెహతా చేసిన ద్విభాషా రాష్ట్ర సూచనను జాతీయ కార్యవర్గం బహుశా ఆమోదించక పోవచ్చునని ఇక్కడ అంటున్నారు

పార్టీ అభిప్రాయం ఒకటయితే తాను ఇంకో విధంగా వ్యవహరించడం శ్రీ అశోకమెహతాకు కొత్త ఏమీకాదు ఉదాహరణకు సెప్రూ నాయకత్వాన్ని గురించి అమెరికాలో ఒక విధంగాను, భారతదేశంలో ఇంకొక విధంగాను ప్రకటనలు చేశారు

శ్రీ అశోకమెహతాను పార్టీనుండి తొలగించాలని బొంబాయి పార్టీ తీర్మానంచేసి పంపిట్లుకూడ తెలియవచ్చింది

ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం భాషారాష్ట్రాల సమస్యపై ఎప్పుడూ ఎలాంటి నిర్ణయమూ చేయలేదనే విషయం అందరికీ తెలుసు ఈ సమస్యపై నిర్ణయాలు తీసుకొనే బాధ్యత యావత్తు కార్యవర్గం రాష్ట్రీయ సమితి అధ్యక్షులు శ్రీ జోషీ నేటి ఉదయం బొంబాయిలో ఒక ప్రకటన చేస్తూ ద్విభాషా రాష్ట్ర సూత్రాన్ని వ్యతిరేకించారు

ఈ ద్విభాషారాష్ట్ర ప్రతిపాదనను మహారాష్ట్ర, బొంబాయిపార్టీ కమిటీలు ఆమోదించజాలవని మహారాష్ట్రకుచెందిన ప్రజాసోషలిస్టుపార్టీ ప్రముఖ నాయకుడొకరు అంతరంగిక చర్చలలో చెప్పారట

శ్రీ అశోకమెహతా చేసిన ద్విభాషా రాష్ట్ర సూచనను జాతీయ కార్యవర్గం బహుశా ఆమోదించక పోవచ్చునని ఇక్కడ అంటున్నారు

పార్టీ అభిప్రాయం ఒకటయితే తాను ఇంకో విధంగా వ్యవహరించడం శ్రీ అశోకమెహతాకు కొత్త ఏమీకాదు ఉదాహరణకు సెప్రూ నాయకత్వాన్ని గురించి అమెరికాలో ఒక విధంగాను, భారతదేశంలో ఇంకొక విధంగాను ప్రకటనలు చేశారు

శ్రీ అశోకమెహతాను పార్టీనుండి తొలగించాలని బొంబాయి పార్టీ తీర్మానంచేసి పంపిట్లుకూడ తెలియవచ్చింది

ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం భాషారాష్ట్రాల సమస్యపై ఎప్పుడూ ఎలాంటి నిర్ణయమూ చేయలేదనే విషయం అందరికీ తెలుసు ఈ సమస్యపై నిర్ణయాలు తీసుకొనే బాధ్యత యావత్తు కార్యవర్గం రాష్ట్రీ

సూయజ్ సమస్యపై ఇండొనేషియా వైఖరి

సాటి ఆసియాదేశాలతో విదేశాంగమంత్రి చర్చలు

జకార్తా, ఆగస్టు 4

సూయజ్ సమస్యను చర్చించేందుకు ఏర్పాటుచేయబడుతున్న లండన్ సమావేశంలో పాల్గొనటం మంచిదా కాదా అన్న విషయం గురించి ఇండొనేషియా విదేశాంగమంత్రి భారత, బర్మా, సింహళం, పాకిస్తాన్, ఈజిప్టు రాయబారులతో నేడు సంప్రతించారు

లండన్ సమావేశానికి ఆహ్వానించబడిన 24 దేశాలలో ఈజిప్టుకూడా ఒకటన్న విషయం పాఠకులకు విదితమే

ఈ విషయంపై ఇతర కొలంబో శాఖ్యాల వైఖరి ఏమిటో తాము తెలుసుకొనగోరుతున్నామని ఇండొనేషియా విదేశాంగమంత్రి నేడు పత్రికావిలేఖరులతో చెప్పారు

మంగళవారంనాడు జరుగనున్న ఇండొనేషియా మంత్రివర్గ సమావేశంలో ఈ విషయం చర్చిస్తారని తెలుస్తోంది

తెప్పలు

గోపాలపురం, దేవరపల్లి పిర్కాలకు విద్యుచ్ఛక్తి

మంజూరయ్యాయి!

పశ్చిమ గోదావరిజిల్లా, కొవ్వూరు తాలూకా గోపాలపురం, దేవరపల్లి పిర్కాల ధూమూల పొగాకు పండుధూమూలు స్వకపాయానికి, మూరులకి ఆధారం. మూరుల మూటా రాలా లోతుగా - సుమారు 90 అడుగు సుంతరమూ ఉంటాయి. అయితప్పటికీ యక్కడ గ్రైకాంగం ఎన్నో స్వయం ప్రయోగములతో ప్రసిద్ధిచెందిన మేటి రకం కాటుపొగాకు పండిస్తున్నారు. బత్తాయి, ముసంబి, నారింజ, నిమ్మ వగైరా తోటలు పెంచుకున్నారు. మొత్తం ఈ ప్రాంతంలో సుమారు 1000 మూరులు, 500 బరాలో ఇంజన్ల ఆధారంతో 5000 యకరాలకు పైగా కండ్ల తోటలను పెంచుకున్నారు. కాటు పొగాకు సుమారు 5000 టన్నులు పండిస్తున్నారు. ప్రభుత్వానికి ఎగైజ్ డ్యూటీగా సుమారు 9,00,000 రూపాయలు చెల్లిస్తున్నారు. అయితప్పటికీ ఈ ప్రాంతానికి రకాలా పనిపొయాలు విపరీతంగానూ, విద్యుత్తు సరఫరా విషయంలోనూ, బుజ్జ పొగాకు విషయంలోనూ, ఇంకే రూపంలోనూ ఎంతో కాలంగా గ్రైకాంగం అందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఏమీ తోడ్పడుటలేదు. అందుకే ఇంజన్లతో స్వకపాయం చెయ్యడమంటే తిప్పు, మధ్య తరగతి గ్రైతులేగాక ధనిక గ్రైతులు కూడా రాలాడుంది అల్పకారం భరించలేక మూరులు మూసేశారు. విద్యుత్తు సరఫరా చేస్తే యిప్పుడున్న 1000 మూరులకు 1000 పంపుసెట్లు పెట్టి, పండ్ల తోటలు, యితర తోటలు ఎంతో అభివృద్ధి చెయ్యడానికి అవకాశాలేర్పడతాయి. ఈ ప్రాంతంలోని గ్రైతు, కూలీల ఆర్థిక పరిస్థితులు బాగుపడతాయి.

